

దీపాల వేళాయె

దీపాలు వెలిగించి వెలుగువైపు ముందుకు సాగే రోజు వచ్చింది.. అజ్ఞాన చీకట్లను తొలగించి జ్ఞాన దీపాలను వెలిగిద్దాం.. చిన్నా పెద్దా అంతా ఆనందంగా దీపావళి వేడుక చేద్దాం.. నేడు దీపావళి..

6

అంతటా దీపావళి సందడి

22 నుంచి కార్తీక మాసం ప్రారంభం

5 లక్షల టన్నులు



ఖరీఫ్ ధాన్యం సేకరణ లక్ష్యం

- ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక సిద్ధం
- 252 రైతు సేవా కేంద్రాలు
- 201 రైస్ మిల్లులు ద్వారా కొనుగోళ్లు
- ఎఫ్‌సీఐకి బియ్యం అప్పగింత

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు కసరత్తు పూర్తయ్యింది. జిల్లాలో 5 లక్షల టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాలో సొమ్మును జమ చేయనున్నారు. జిల్లాలో 252 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయనున్నారు. ఖరీఫ్‌లో రైతులే ఈకేవైసీ చేయాల్సి ఉంటుంది. గతంలో రైతు తరపున నామినీ చేసినా సరిపోయేది. ఖరీఫ్ నుంచి రైతులే ఈకేవైసీ చేసేలా చూడాలని ప్రభుత్వం దిశా నిర్దేశం చేసింది. వాస్తవానికి గతంలోనూ ఈ విధానం ఉంది. నామినీలు వేసేవారు. ఇప్పుడు రైతులు వేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఇది తప్పనిసరి కాదు. దళారులు ప్రమేయం లేకుండా చూసేందుకు రైతులకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది.

తాడేపల్లిగూడెం రూరల్ మండలంలో అక్టోబరు 22 నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రణాళిక చేస్తున్నారు. జిల్లాలో ముందుగా తాడేపల్లిగూడెంలోనే మాసూళ్ల ప్రారంభం అవుతాయి. తూర్పుగోదావరి నుంచి వర్తకులు వచ్చి కొనుగోలు చేస్తుంటారు. ప్రభుత్వానికి అమ్మకాలు చేయడం తక్కువగా ఉంటుంది. గత రబీ నుంచి ఇతర జిల్లాల నుంచి వ్యాపారులు రావడం లేదు. విదేశాలకు ఎగుమతులు లేవన్న ఉద్దేశంతో వ్యాపారులు ప్రైవేటు కొనుగోళ్లను నిలిపివేశారు. దాంతో తాడేపల్లిగూడెం మండల రైతులు కూడా ప్రభుత్వానికే విక్రయాలు సాగిస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ముందుగా ఇదే మండలంలో కొనుగోలు కేంద్రాలను తెరిచేలా అధికారులు ప్రణాళిక చేశారు.

ఎఫ్‌సీఐకి బియ్యం

ఖరీఫ్‌లో ఉత్పత్తి అయ్యే బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం నుంచి భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) కొనుగోలు చేయడానికి ముందుకొచ్చింది. ఖరీఫ్‌లో 2.60 లక్షల టన్నుల ధాన్యానికి సంబంధించిన బియ్యాన్ని ఎఫ్‌సీఐ కొనుగోలు చేస్తుంది. క్వింటా ధాన్యానికి 67 కిలోలు వంతున ఎఫ్‌సీఐకి అప్పగించనున్నారు. అంటే ఖరీఫ్‌లో సుమారు 1.74 లక్షల టన్నుల బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అప్పగించనున్నారు. జిల్లాకు కేటాయించిన 5 లక్షల టన్నుల్లో 2.40 లక్షల టన్నుల ధాన్యానికి సంబంధించిన బియ్యం రాష్ట్ర అవసరాలకు వినియోగించనున్నారు.గోదాములు కూడా సిద్ధం చేశారు. మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీలు సమర్పించారు. ఇటీవల ప్రభుత్వం కొంత బిల్లులు చెల్లించింది. దాంతో బ్యాంకు గ్యారెంటీలు సకాలంలో సమర్పిస్తున్నారు. బ్యాంకు గ్యారెంటీ ఇచ్చిన మేరకే మిల్లులకు ప్రభుత్వం ధాన్యం కేటాయించనుంది. కస్టమ్ మిల్లింగ్ నిర్వహించి తిరిగి ప్రభుత్వానికి బియ్యాన్ని అప్పగిస్తారు.

బ్లాక్ లిస్టులో నాలుగు మిల్లులు

ధాన్యం తీసుకుని సక్రమంగా బియ్యం అప్పగించని మిల్లులను ఈసారి అధికారులు బ్లాక్ లిస్టులో పెట్టారు. సకాలంలో బియ్యం ఇవ్వకపోవడంతో నాలుగు మిల్లులపై వేటు వేశారు. ఖరీఫ్‌లో బియ్యం ఇవ్వకూడదని నిర్ణయించారు. తొలిసారిగా అధికారులు ఇటువంటి నిర్ణయం తీసుకున్నారు. లేదంటే ఇదే తరహాలో ముస్ముందు ఇబ్బందులు ఎదురవుతాయని అధికారులు భావించారు. బ్లాక్ లిస్టులోకి వెళ్లిన మిల్లర్లు స్థానిక ఎమ్మెల్యేలను సంప్రదించినా ఈ విషయంలో పెద్దగా జోక్యం చేసుకోలేదు. గతంలో అయితే ఎమ్మెల్యేలే అడ్డుపడేవారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక మిల్లరు పెద్ద మొత్తంలో బియ్యం అప్పగించకపోయినా ఓ ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయన్న ఉద్దేశంతో అధికారులు కూడా ఏమీ చేయలేకపోయారు. సహచర మిల్లర్లు, అసోసియేషన్ కూడా సదరు మిల్లర్‌పై ఒత్తిడి తెచ్చినా బియ్యం అప్పగించ లేదు. ఈసారి ఎవరి నుంచి సహకారం లేదు. బ్లాక్ లిస్టులోకి వెళ్లిన మిల్లర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. సక్రమంగా బియ్యాన్ని అప్పగించిన 201 మిల్లులకు ఖరీఫ్ ధాన్యాన్ని అప్పగించనున్నారు.



భయపెడుతున్న దీపావళి ముసురు

వర్షాలకు నేలవాలుతున్న సార్వా చేలు

భీమవరం రూరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : రుతుపవనాల ప్రభావంతో కురుస్తున్న వర్షాలు రైతులకు కునుకు లేకుండా చేస్తున్నాయి. ఎడతెరిపిలేని వానలు చేలకు నష్టం కలిగించేలా ఉన్నాయి. ఈనిక దశలో ఉన్న సాగు గాలి, వానలకు నేలకొరుగుతాయని రైతుల్లో ఆందోళన నెలకొంది. జిల్లాలో 2 లక్షల 11 వేల ఎకరాల్లో సార్వా సాగు జరిగింది. దీనిలో మెట్ట ప్రాంతం తాడేపల్లిగూడెం ఏరియాలో 12 వేల ఎకరాలు మాసూలైంది. మిగిలిన సాగులో లక్ష ఎకరాలకు పైగా ఈనిక దశలో ఉంది. ఆదివారం తెల్లవారుజాము నుంచి ఏకధాటిగా సుమారు 5 గంటల పాటు వర్షం కురవడంతో రైతుల్లో కంగారు నెలకొంది. సార్వా సాగుకు దీపావళి ముసురు ఆందోళన కలిగిస్తోంది.

భక్తులకు ఇబ్బందులు రాకుండా చూడండి : ఆర్జేసీ

భీమవరం టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని దేవదయ ధర్మదాయశాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ వేండ్ర త్రినాధరావు అన్నారు.ఆదివారం పంచారామ క్షేత్రమైన గునుపూడి సోమేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు మౌళిక సదుపాయాలను కల్పించాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.ట్రస్టుబోర్డు చైర్మన్ చింతలపాటి బంగార్రాజు, ఈవో రామకృష్ణంరాజు ఉన్నారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్జేసీ వేండ్ర త్రినాథరావు



దివ్వె దివ్వె దీపావళి.. ఆనంద రవళి

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పండుగ సందడి

- వర్షం దెబ్బతో బాణసంచా దుకాణదారుల డీలా
- వినియోగదారులకు తప్పని ధరాఘాతం

ఏలూరుసిటీ/ఏలూరు రూరల్/భీమవరం టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి పశ్చిమ జిల్లాలో సోమవారం దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవడానికి ప్రజలు సన్నద్ధమవుతున్నారు. పలు కార్పొరేట్ మాల్స్, వ్యాపార, వాణిజ్య సంస్థల వారు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడానికి తమ దుకాణాలకు విద్యుద్దీపాలంకరణలు చేశారు. ప్రముఖ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు ఎడతెరపి లేకుండా వర్షాలు కురియడం, అల్పపీడనం ప్రభావంతో సోమవారం వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేయడంతో పండుగపై ప్రభావం చూపే అవకాశం ఉంది. వర్షాలు కురియడంతో బాణసంచా అమ్మకాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు.

బాణసంచా ధరల మంట

దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక లైసెన్సులు తీసుకుని ఉమ్మడి పశ్చిమ జిల్లాలో బాణసంచా అమ్మకాలను నిర్వహిస్తున్నారు. బాణసంచా కొనుగోలులో ధరల భారం తప్పడం లేదని వినియోగదారులు పేర్కొంటున్నారు. బ్రాండెడ్ పేరుతో ఎంఆర్‌పీ ధరపై 75 నుంచి 80 శాతం డిస్కౌంట్‌లు ఇస్తున్నామని చెబుతున్నా అవి కూడా గతేడాదితో పోలిస్తే ఎక్కువగానే ఉన్నాయని చెబుతున్నారు. బాణసంచాలో రకరకాల ఫ్యాన్సీ ఐటెమ్స్ మార్కెట్‌లో దర్శనమిస్తున్నాయి.

మట్టి ప్రమిదలకు తగ్గిన గిరాకీ

విజయానికి చిహ్నంగా జరుపుకునే దీపావళి పండుగ రోజున మట్టితో చేసిన ప్రమిదల్లో దీపాలు వెలిగించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. వెరైటీ ప్రమిదలు మార్కెట్‌లో లభిస్తుండగా, ఆన్‌లైన్‌లో నీళ్లలో వెలుగులు నింపే ప్రమిదలు లభిస్తున్నాయి. కాలక్రమంలో లోహంతో చేసిన దీపాలు, కొవ్వొత్తుల వినియోగం, విద్యుత్ దీపాలంకరణలు పెరగడంతో మట్టి ప్రమిదలకు గిరాకీ తగ్గిందని నిర్వాహకులు తెలిపారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో దీపావళి పండుగకు 15 రోజుల ముందు నుంచే టపాసులు మోత మోగేది. ప్రస్తుతం ఆ సందడే కానరావడం లేదు. బాణసంచా ధరలు ఎక్కువగా ఉండడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది ధరలు రెండు రెట్లు పెరిగాయని చెబుతున్నారు.

తణుకులో అమ్మకాలు



ఏలూరులో..



ముదినేపల్లిలో..





ఇండోర్ స్టేడియంలో వర్షానికి చిత్తడిగా మారిన ప్రాంతం

మోటారుతో నీటిని తోడుతున్న దృశ్యం



బాణాసంచా దుకాణాలు వెలవెల

నీట మునిగిన షాపులు

దీపావళి పండుగపై వర్షం ఎఫెక్ట్ పడింది.శనివారం అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు వర్షం కురవడంతో బాణసంచా దుకాణాలు నీట మునిగాయి. ఏలూరు ఇండోర్ స్టేడియంలో మోకాళ్లలోతు నీరు నిలిచి దుకాణాలు నీటి మునిగాయి. జంగారెడ్డిగూడెం, భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం, నరసాపురం పట్టణాల్లో వ్యాపారులు మాట్లాడుతూ వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టామని, అమ్మకాలు లేకపోవడంతో ఏం చేయాలో తెలియడం లేదని వాపోతున్నారు. ఆదివారం కొనుగోలుదారుల కోసం దుకాణాదారులు నిరీక్షిస్తున్నారు. ఏలూరులో మోటార్లు పెట్టి స్టేడియంలో నిలిచిన వర్షంనీటిని బయటకు తోడారు.

ప్రముఖుల శుభాకాంక్షలు

ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలి. ప్రజలందరి జీవితాల్లో వెలుగులు, సంతోషాలు నిండాలి.

\- కొలుసు పార్థసారథి, రాష్ట్ర హౌసింగ్ మంత్రి

పండుగ సంతోషంగా జరుపుకోవాలి

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాం క్షలు. దుష్టశక్తులపై దైవశక్తి, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి. ప్రజలంతా సంతోషంగా పండుగ జరుపుకోవాలి.

\- ఎంపీ పుట్టా మహేశ్, ఎంపీ

దీపావళి ఆనందమయం కావాలి

చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీకని.. ఈ దీపావళి ప్రజలకు ఆనందమయం కావాలి. ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వేళలో బాణాసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకుని, పర్యావరణ హితంగా టపాసులు వినియోగించాలి.

\- వెట్రిసెల్వి, కలెక్టర్, ఏలూరు జిల్లా

విజయానికి ప్రతీక దీపావళి

దీప కాంతులతో శోభాయ మానంగా... సంప్రదాయ బద్ధంగా నిర్వహించుకొనే పండగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయ పూర్వక దీపావళి శుభాకాంక్షలు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాం. దీపావళిని పర్యావరణహితంగా చేసుకుందాం.

\- నాగరాణి, కలెక్టర్, పశ్చిమ జిల్లా

ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకని ఇది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు, సంతోషాలు నింపాలి. జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు పండుగను ఆనందంగా, సురక్షితంగా ప్రజలందరూ జరుపుకోవాలి. పర్యావరణానికి హానిలేని టపాసులను మాత్రమే ప్రజల కాల్చాలి

\- కేపీఎస్ కిశోర్, ఎస్పీ, ఏలూరు జిల్లా

22 నుంచి కార్తీక మాసం ప్రారంభం

భీమవరంటౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పవిత్రమైన కార్తీక మాసం ఈసారి దీపావళి అమావాస్య తరువాత రోజు నుంచి కాకుండా ఆ మరుసటి రోజు నుంచి ప్రారంభం అవుతోంది. దీని కారణంగా సోమవారం రాత్రి అమావాస్య ఉండడంతో అదే రోజు దీపావళి జరుపుకుంటున్నారు. మరుసటి రోజు మంగళవారం మధ్యాహ్నం వరకు అమావాస్య ఉండడంతో కార్తీక మాసం బుధవారం ప్రారంభం కానుంది. అమావాస్య తర్పణాలు మాత్రం మంగళవారం ఇవ్వాలని పండితులు తెలుపుతున్నారు. అయితే కొన్ని దేవాలయాల్లో పాడ్యమి కార్తీక ఆకాశ దీపాలు మంగళవారం సాయంత్రం నుంచి వెలిగిస్తారని చెబుతున్నారు. కార్తీకమాసం ప్రారంభం పాడ్యమి స్నానాలు బుధవారం తెల్లవారు జామునుంచే ప్రారంభం అవుతాయని చెబుతున్నారు. బుధవారం నుంచి నెలరోజుల పాటు శివాలయాలు శివనామస్మరణతో మార్మోగనున్నాయి.





శ్రీవారి ఆలయంలో నామమాత్రంగా భక్తుల సంచారం.. శివయ్యకు రుద్రాభిషేకం

ఓం నమో వేంకటేశాయ !

- శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ సాధారణం

ద్వారకాతిరుమల, అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం సాధారణ భక్తుల రద్దీ నెలకొంది. దీపావళి పర్వదినం ముందురోజులు కావడంతో ఆలయానికి దాదాపు పది వేల మంది భక్తులు మాత్రమే వచ్చినట్లు అధికారుల అంచనా. అందరికీ సెలవు రోజు కావడంతో ఈ మాత్రం భక్తుల సంచారం ఆలయంలో కనిపించింది ఈ క్రమంలో యాత్రికులు క్షేత్రానికి చేరుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీవారి ఉచిత దర్శనానికి గంట వరకు సమయం పట్టింది. దర్శనానంతరం శ్రీవకుళమాత అన్నప్రసాద భవనంలో ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

నేత్రపర్వం.. ఏకాదశ రుద్రాభిషేకం

క్షేత్రపాలకుడైన శివదేవుని ఆలయంలో ఆదివారం ఉదయం జరిగిన మహన్యాస పూర్వక ఏకాదశరుద్రాభిషేకం భక్తులను తన్మయం చేసింది. లోకకల్యాణార్థం మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ సేవ భక్తులకు కనువిందు చేసింది. ఆలయ గర్భాలయంలో కొలువైన శివయ్యకు అర్చకులు పండితులు వేదమంత్రోచ్చరణల నడుమ రుద్రాభిషేకాన్ని జరిపారు. భక్తులకు తీర్థ, ప్రసాదాలను పంపిణీ చేశారు.



గుబ్బల మంగమ్మను దర్శించుకుంటున్న భక్తులు

గుబ్బల మంగమ్మ సన్నిధిలో భక్తుల రద్దీ

బుట్టాయగూడెం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మన్యంలో వేంచేసిన గుబ్బల మంగమ్మను దర్శించుకోడానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామునుంచే అమ్మవారి దర్శనానికి పలు ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. శనివారం రాత్రి నుంచి వర్షం కురిసినా ఆదివారం వాతావరణం పొడిగా ఉండడంతో దర్శనా లకు ఎటువంటి అటంకాలు కలగలేదు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం ప్లాస్టిక్ వస్తువులతో నిండిపోవడంతో కమిటీవారు 10 నుంచి 15 మంది కూలీలతో పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నారు. గతంతో పోలిస్తే భక్తులు ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గిస్తున్నట్టు కమిటీవారు తెలియజేస్తున్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

ఆకివీడు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : రొయ్యల చెరువు మీద పనిచేస్తున్న కార్మికుడు విద్యుదాఘాతంతో చనిపోయిన ఘటన ఆకివీడులో జరిగింది. ఎస్‌ఐ హనుమంతు నాగరాజు తెలిపిన వివరాలివి.. అల్లూరి సీతారామరాజు జిల్లా, జమ్ములమడుగు మండలం, బొంతిలి గ్రామానికి చెందిన భూటారి సంజీవరావు(45) మందపాడు శివారు ఉప్పరగూడెంలో ఓ రొయ్యల చెరువుపై మకాం ఉంటూ పనిచేస్తున్నాడు. ఆదివారం కరెంట్ షాక్ కొట్టి చనిపోవడంతో మృతుడి వరుసకు తమ్ముడైన దేవప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.





దేవరపల్లిలో అభినందన సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు.. నూతనంగా ఉపాధ్యాయులుగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వారిని అభినందిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

- ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు
- దేవరపల్లిలో ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం

దేవరపల్లి, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని, తలిదండ్రులు జన్మనిస్తే వారికి జీవితాన్ని ఇచ్చేది ఉపాధ్యాయులేనని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి కరుటూరి ఫంక్షన్ హాలులో ఆదివారం 2025లో డీఎస్సీలో నాలుగు మండలాల్లో ఉన్న 95 మంది ఉపాధ్యాయులతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నూతన వస్త్రాల కిట్‌లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్యలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తుందని దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యాలతో విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో 15,491 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. విద్యార్థులు విద్యతో పాటు ఆట, పాట వివిధ కళలను విద్యా ర్థుల్లో కలిగించే సృజనాత్మకశక్తిని పెంపొం దించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విశాఖపట్నంలో గూగుల్ హబ్ తీసుకు రావ డంతో మన ఆంధ్రప్రదేశ్‌కే ఎంతో గర్వకా రణం అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడానికి కూటమి ప్రభు త్వం, మంత్రి నారా లోకేశ్ ఎంతో కృషిచేశారని అన్నారు. ఇటీవల నిరుద్యోగు లకు విద్యామేళా ద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు ఆండ్రూ అనిల్, టీడీపీ నాయకులు కొయ్యలమూడి చినబాబు, సుధారాణి, ముళ్లపూడి దొరాజీచౌదరి, సొసైటీ చైర్‌పర్సన్‌లు ఉప్పులూరి రామారావు, దేవరపల్లి సొసైటీ అధ్యక్షుడు ఉప్పులూరి రామారావు, నాలుగు మండలాల ఎంఈవోలు తిరుమలదాసు, అప్పారావు, శ్రీనివాసరావు, మహేశ్వరరావు, సత్యనారాయణ, వెంకట్రావు, నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





ఏలూరు హేలాపురి ఉత్సవంలో మాట్లాడుతున్న కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే.. భీమవరం సభలో మాట్లాడుతున్న పితాని సత్యనారాయణ

జీఎస్టీ తగ్గింపుతో ప్రజల కొనుగోలు శక్తి పెంపు

- ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి
- హేలాపురి ఉత్సవం - పండుగ వాతావరణంలో షాపింగ్ ఫెస్టివల్

ఏలూరుసిటీ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గించడం ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఏలూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం రాత్రి జరిగిన 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్'లో భాగంగా నిర్వహిస్తున్న 'హేలాపురి ఉత్సవం. షాపింగ్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు నెలకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకు ఆదా అవుతుందన్నారు. జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి మరింత అవగాహన కలిగించేందుకు నెల రోజుల నుంచి పలు అంశాలుపై గ్రామ/వార్డు సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో పండుగ వాతావరణంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పాత జీఎస్టీ వసూలు చేసే వ్యాపారస్తులపై ఫిర్యాదు చేస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరమని, ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్ర ప్రభుత్వం ఏటా 8వేల కోట్ల రూపాయలు నష్టపోతున్నప్పటికీ పేదవారికి అన్ని వస్తువుల ధరలు అందుబాటులో ఉంచాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ రేట్లను తగ్గించాయన్నారు.

ఈ సందర్భంగా 'హేలాపురి ఉత్సవం.. షాపింగ్ ఫెస్టివల్'లో 500 రూపాయలు అంతకుమించి కొనుగోలు చేసిన వినియోగదారుల పేర్లను లక్కీడ్రా తీసి ముగ్గురు విజేతలకు మొదటి బహుమతిగా బైక్, రెండో బహుమతిగా ఎయిర్ కండీషనర్, మూడో బహుమతిగా ఎల్ఈడీ టీవీలను కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యేలు అందజేశారు. షాపింగ్ ఫెస్టివల్ నిర్వహణకు సహకారం అందించిన దాతలు నవభారత్ లిమిటెడ్, గోద్రేజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్, గోర్మెట్ పాప్ కార్నికా కంపెనీ, విన్నర్ సెరామిక్స్ లిమిటెడ్ యాజమాన్యాలను కలెక్టర్ వెట్రిసెల్వి అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి, కార్యక్రమంలో డీఆర్‌వో వి.విశ్వేశ్వరరావు, వాణిజ్యపన్నుల శాఖ జాయింట్ కమిషనర్ నాగార్జునరావు, జిల్లా పరిషత్ సీఈవో ఎం.శ్రీహరితో పాటు అధికారులు పాల్గొన్నారు.

జీఎస్టీ సంస్కరణలు ఒక వరం : పితాని

భీమవరంటౌన్ : జీఎస్టీ సంస్కరణలు అన్ని వర్గాల ప్రజలకు ఒక వరం వంటిదని, పశ్చిమ గోదావరి జిల్లాలో సూపర్ జీఎస్టీ. సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాలు, నిర్వహణ భేష్‌గా ఉన్నాయని, కొద్దికాలం తరచుగా జీఎస్టీ తనిఖీలు నిర్వహించాలని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. జీఎస్టీ ముగింపు ఉత్సవాలు ఆదివారం రాత్రి భీమవరం కాస్మోపాలిటిన్ క్లబ్‌లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మనం జిల్లాస్థాయి షాపింగ్ ఫెస్టివల్‌తో పాటు దీపావళి సెలబ్రేషన్ జరుపుకుంటున్నామన్నారు. రాష్ట్ర మహిళా ఆర్థిక కార్పొరేషన్ చైర్‌పర్సన్ పీతల సుజాత, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం, వెస్ట్రన్ డ్యాన్స్ ఆకట్టుకున్నాయి. భీమవరం జేఎల్ బి.మున్సిపల్ బాలికల పాఠశాల విద్యార్థుల ప్రదర్శించిన గణనాయక ప్రదర్శన, తణుకు రూట్స్ పాఠశాల విద్యార్థుల ప్రదర్శించిన నవ దుర్గా థీమ్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. భీమవరం పీఎస్ఎం బాలికల పాఠశాల విద్యార్థులు జీఎస్టీ తగ్గింపుపై చేసిన లఘునాటిక ఆకట్టుకున్నది. భవన నిర్మాణ కార్పొరేషన్ చైర్మన్ వలవల బాబ్జి, కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంట త్రిమూర్తులు, టైలర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు స్వామి, డీఆర్‌వో బి.శివన్నారాయణ రెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ కె.శైలజశ్రీ, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొననున్నారు.



భీమవరంలో నరకాసుర వధ నృత్యరూపకం

పోలీసు త్యాగాలు మరువలేనివి

అక్టోబరు 21న జాతీయ పోలీసు అమరవీరుల దినోత్సవం


ఏలూరు క్రైం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : రేయనక, పగలనక, ఎండనక వాననక 24 గంటలు అహర్నిశలు విధి నిర్వహణలోనే ఉండాలి. పోలీస్ ఉద్యోగం అంటే 24 గంటలు విధుల్లో ఉండాల్సిందే. తమ ఇళ్లల్లోనూ, బంధువుల ఇళ్లల్లోనూ జరిగే శుభ, అసుభ కార్యాలకు వెళ్లే అవకాశాలు లేకుండా విధుల్లో ఉండాల్సిన పరిస్థితులు ఎన్నో ఎదురవుతూనే ఉంటాయి. తాము అంకిత భావంతో పోలీసు ఉద్యోగానికి వచ్చామన్న మాటను వారు గుర్తు చేసుకుంటూ ఏ మాత్రం అధైర్యపడకుండా వృత్తి ధర్మం మేరకు ప్రజలకు సేవలు అందిస్తూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతున్నారు. ఈనెల 21న జాతీయ పోలీసు అమర వీరుల దినోత్సవం పురస్కరించుకుని పోలీసుల త్యాగఆలను గుర్తుచేసుకుంటూ ప్రత్యేక కథనం.

తాడేపల్లిగూడెంలోని పోస్టాఫీస్‌లో దొంగలు పడ్డ సమయంలో అడ్డుకున్న నైట్‌బీట్ కానిస్టేబుల్ వేణుగోపాలరావును దొంగలు ఇనుపరాడ్డుతో తలపై మోదడంతో తీవ్ర గాయాలకు గురై కొంత కాలం కోమాలోకి వెళ్లి కోలుకోలేక స్వగ్రామమైన ఏలూరులోని తన నివాసంలో మృత్యువాత పడ్డాడు. రెండేళ్ల క్రితం నూజివీడు సబ్ డివిజన్ పరిధిలోని ఆగిరిపల్లికి చెందిన కానిస్టేబుల్ గంధం నరేంద్ర వినాయకచవితి ఉత్సవాల్లో అర్ధరాత్రి సమయం మించిందని డీజే సౌండ్లను ఆపివేయాలని కోరడంతో అతనిపై మద్యం మత్తులో ఉన్న కొంతమంది దాడి చేయడంతో ఆ కానిస్టేబుల్ మృత్యువాత పడ్డాడు. విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదాల్లో మరణించిన పోలీస్ సిబ్బంది ఉన్నారు. వీరంతా ప్రజల సేవకు అంకితమై తన స్వార్థాన్ని పక్కన పెట్టి ధైర్యసాహసాలతో వీరోచితంగా వృత్తి ధర్మం కోసం పోరాడిన పోలీసులుగా కీర్తిగడించారు.

అమరవీరుల దినోత్సవం ఈ విధంగా..

1959 అక్టోబరు 21న చైనా-భారత్ సరిహద్దుల్లో లడక్‌లోని హాట్‌స్ప్రింగ్స్ ప్రాంతంలో భారత్ సరిహద్దు భద్రతా బలగాలపై అక్టోబరు 21వ తేదీన చైనా సైనికులు ఆకస్మిక దాడికి పాల్పడ్డారు. ఈఘటనలో 11 మంది భారత జవాన్లు వీరమరణం పొందారు. వారి త్యాగాలను గుర్తించి తదుపరి కాలంలో దేశవ్యాప్తంగా విధిలో ప్రాణాలు విడిచిన పోలీసులందరికి నివాళి అర్పించేందుకు ఈ ఘటనను పురస్కరించుకుని అక్టోబరు 21న జాతీయ పోలీసు అమరవీరుల దినోత్సవంగా ప్రకటిం చారు. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా పోలీసు సిబ్బంది త్యాగాలను గుర్తు చేసుకుంటూ జరిపే దినోత్సవమే పోలీసు అమరవీరుల దినోత్సవంగా కొనసాగిస్తున్నారు. ప్రతి ఏడాది అక్టోబరు 21 నుంచి 31 వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

సంక్షేమానికి పెద్దపీట : కిశోర్, ఎస్పీ ఏలూరు జిల్లా



జిల్లాలో పోలీస్ సిబ్బంది తక్కువగా ఉన్నప్పటికీ ఉన్నవారితో శాంతి, భద్రతలు కాపాడడం, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నాం. ఏఐ టెక్నాలజీ వినియోగించి సిబ్బందికి పనిఒత్తిడి తగ్గించాం. పగలు, రాత్రి వేళ గస్తీ పోలీసులు అన్ని ప్రాంతాలకు వెళ్లే పరిస్థితులు తక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో డ్రోన్లను వినియోగించి అన్ని ప్రాంతాలపై నిఘా పెంచాం. ఓపెన్ హౌస్‌లు, వ్యాస రచనపోటీలు, కళాజాత, సైకిల్ ర్యాలీలు వంటి వివిధ కార్యక్రమాలు చేసి పోలీసులు చేస్తున్న సేవలను ప్రజలకు వివరిస్తున్నాం.

సోమేశ్వరస్వామికి ప్రత్యేక అలంకారం



భీమవరం టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆశ్వీయుజమాసం మాస శివరాత్రి పురస్కరించుకుని గునుపూడిలోని సోమేశ్వర స్వామికి ప్రత్యేక అలంకారం చేశారు. ఆలయ అర్చకుడు చెరుకూరి రామకృష్ణ అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణానికి చెందిన బి.శివ కుమార్ గజమాలను అందించారు. ఆలయ ఈవో డి రామకృష్ణంరాజు పర్యవేక్షించారు.

బ్రాహ్మణుల ఐక్యతే లక్ష్యం



బ్రాహ్మణ ప్రముఖులతో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్

భీమవరం టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణ ఐక్యతే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర పర్యటన చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్ అన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆదివారంనాడు ఆయన భీమవరంలోని ప్రముఖ బ్రాహ్మణ నాయకులను కలిసి మాట్లాడారు. బ్రాహ్మణులంతా సంఘంలో సభ్యులుగా చేరాలని కోరారు. కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వెంకట కృష్ణ పూర్ణా సిద్ధాంతి, యామిజాల నరసింహ మూర్తి, చెరుకుపల్లి సంతోష్ కుమార్, దర్భా నాగశ్రీ అచ్యుతరామ శర్మ, మెట్ట గోపాల్ శర్మ, శ్రీరామ కవచం కుమార శర్మ, పాల్గొన్నారు. తర్వలో రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేస్తామని తరువాత జిల్లాస్థాయిలో కమిటీలను వేసి సంఘ పటిష్టతకు కృషిచేస్తామని అన్నారు. ఆయనతోపాటుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేదం హరిప్రసాద్ పాల్గొన్నారు.

పుష్కరాల రేవు వద్ద భక్తుల ఆందోళన

పెనుగొండ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): సిద్ధాంతం వశిష్ఠ గోదావరి వద్ద పుష్కరాల రేవులు అధ్వానంగా ఉండటంతో ఆదివారం భక్తులు ఆందోళన చేపట్టారు. రెండు రోజుల్లో కార్తీక మాసం ప్రారంభం కానుంది. అయితే ఈ స్నానాల రేవుల్లో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవార్ల విగ్రహాలు నిమజ్జనం చేయడంతో విగ్రహాలు ఎక్కడివక్కడే మెట్లపై ఉండటంతో శివ స్వాములు, భక్తులు స్నానాలు చేయడానికి అనువుగా లేకుండా పోయాయి. కార్తీక మాసం ప్రారంభమైతే వందలాది మంది భక్తులు ఈ రేవుల్లోనే పుణ్య స్నానాలు ఆచరిస్తారు. అయితే రేవులు ఒండ్రు మట్టి, దేవుళ్ళ విగ్రహాలు, ఇంకా చెత్తాచెదారం ఉండటంతో భక్తులు స్నానాలు ఎలా చేసేదని ఆదివారం శివభక్తులు ఆందోళన చేపట్టారు.

హోమియోపతి వైద్యులకు సత్కారం



భీమవరం టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ధన్వంతరి జయంతి ఆరోగ్యానికి, ఆయుర్వేదానికి ప్రతీక అని చరక సంజీవిని కేరళ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కృష్ణచైతన్య అన్నారు. భీమవరంలో ఆదివారం ధన్వంతరి జయంతి కార్యక్రమాన్ని ఆయుర్వేద హాస్పిటల్‌లో నిర్వహించి ఇరువురు వైద్యులను సత్కరించారు. ముందుగా కృష్ణ చైతన్య దంపతులు పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తొలి ఆయుర్వేద వైద్యులు ధన్వంతరి అని, విష్ణువు అవతారమని, ధన్వంతరిని పూజించడం వల్ల ఆరోగ్యం, దీర్ఘాయువు, సంపద కలుగుతాయన్నారు. ధన్వంతరి వారసత్వంలో మేమంతా ఆయుర్వేద వైద్యులుగా కొనసాగుతున్నామని అన్నారు. అనంతరం హోమియోపతి వైద్యులు యు.సత్య సంజీవ్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ వంశీలను సత్కరించారు. కార్యక్రమంలో సునంద, ప్రసాద్, శ్రీనివాస్, పైడిరాజు ప్రభావతి సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యభగవానుడికి అభిషేకాలు

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): స్థానిక కోడిగట్టున ఉన్న శ్రీసూర్య దేవాలయంలో ఆదివారం సందర్భంగా అర్చకులు కె.సుబ్రహ్మణ్యం శాస్త్రి స్వామివారికి ఆవు పాలతో ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించి, అలంకరించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు పొంగలి ప్రసాదం అందజేశారు.

ఉచిత నేత్ర వైద్య పరీక్షలు

తాడేపల్లిగూడెం రూరల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెం కడకట్ల జనతా హాస్పటల్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం ఉచిత నేత్ర వైద్యశిబిరం ఆదివారం నిర్వహించారు. 82 మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా 21 మందికి ఉచితంగా కళ్లజోళ్లు, 17 మందికి ఆపరేషన్ నిమిత్తం నిడదవోలు లయన్స్ రాజరాజేశ్వరి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమానికి పదమ్ కుమార్ గుప్తా ఆర్థిక సహకారం అందించగా, లయన్స్ అధ్యక్షులు చిన్నం మనీంద్ర, జనతా డాక్టర్ ఎస్వీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కూతురినే కాటేసిన కామాంధుడు

నరసాపురం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): నరసాపురం పట్టణంలో దారుణం చోటు చేసుకొంది. మద్యం మత్తులో కన్న కూతురిపై తండ్రి అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు ఆదివారం టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ యాదగిరి వివరాల ప్రకారం పట్టణంలోని ఓ వార్డులో నివాసం ఉంటున్న వ్యక్తి కూలి పని చేస్తుంటాడు. ఇతడి భార్య ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. ఈ ఏడాది జూలైలో ఈ వ్యక్తి మద్యం సేవించి అర్ధరాత్రి ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో తొమ్మిదో తరగతి చదవుతున్న అతని చిన్న కుమార్తె (13) తలుపు తీసింది. అప్పటికే మత్తులో ఉన్న తండ్రి కుమార్తెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయాన్ని ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించడంతో అక్కచెల్లెళ్లిద్దరూ గోప్యంగా ఉంచారు. ఇటీవల తల్లి గల్ఫ్ నుంచి రావడంతో ఆమెకు ఈ విషయాన్ని చెప్పారు. తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేసిన్నట్టు సీఐ చెప్పారు. ఇన్‌ఛార్జి డీఎస్పీ విశ్వనాథ్ విచారణ చేస్తున్నట్లు వివరించారు.

అక్రమ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఫిర్యాదు

భీమవరం క్రైం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): తన సంఘానికి సంబంధించిన అకౌంట్ బుక్స్, తనకు చెందిన మొబైల్ నంబర్ వాడి ప్రొఫైలింగ్ యాప్ యాక్టివేట్ చేసిందని, తనను డ్వాక్రా అక్రమాల కేసులో ఇరికించాలనే ఉద్దేశంతో అలా చేసిందని ఒక మహిళపై నర్సయ్య అగ్రహారానికి చెందిన ములుకుట్ల హైమావతి వన్‌టౌన్ పోలీసులకు శనివారం రాత్రి ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించి వన్‌టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నర్సయ్య అగ్రహారానికి చెందిన హైమావతి నాలుగేళ్ళుగా శ్రీ కనకమహాలక్ష్మి స్లమ్ లెవెల్ ఫెడరేషన్ (ఎస్ఎల్ఎఫ్)లో కార్యదర్శిగా పని చేసింది. ఆమెతోపాటుగా మరో ఐదుగురు సభ్యులు కూడా ఎస్ఎల్ఎఫ్‌కు సంబంధించిన రికార్డులు, పొదుపు ఖాతాలు నిర్వహించే బాధ్యతలు చూస్తున్నారు. అయితే ఈ నెల 12వ తేదీన భీమవరం పట్టణంలోని ఒక ఇంటి వద్ద సమావేశం జరిగింది. వివరాలు నమోదు చేయడానికి ఆర్పీ సుగుణ కుమారిని నియమించగా ఆమెకు అకౌంట్ బుక్స్‌ను అప్పగించారు. కానీ ఇప్పటి వరకు అకౌంట్ బుక్స్ తిరిగి ఇవ్వలేదు. బుక్స్ గురించి అడిగితే బుక్స్ ఇవ్వనని నిరాకరించింది. తర్వాత సుగుణ కుమారి హైమావతి పేరు వాడుకుని మొబైల్ నంబర్ వాడి ప్రొఫైలింగ్ యాప్ యాక్టివేట్ చేసి తప్పుడు డ్వాక్రా అక్రమాల కేసులో తనను ఇరికించాలనే ఉద్దేశంతో అలా చేసిందని ఫిర్యాదులో అనుమానం వ్యక్తం చేసింది. హైమావతికి తరచూ ఓటీపీలు రావడంతో ఆమెకు అనుమానం వచ్చి ఈ విషయంపై మెప్మా అధికారులకు తెలియజేశారు. వారు బుక్స్‌ను అప్‌డేట్ చేసి సమర్పించాలని నోటీసు ఇచ్చారు. అలాగే ప్రొఫైలింగ్ యాప్‌లో ఎవరైనా అక్రమాలు జరిగితే ఆ మొబైల్ నంబర్ యజమానిపై బాధ్యత ఉంటుందని తెలిపారు. తర్వాత సుగుణ కుమారిని మళ్ళీ బుక్స్ అడగగా ఇవ్వడానికి నిరాకరించి తనను బాధిస్తే ఆత్మహత్య చేసుకుంటానని, మీ పేరు చెబుతానంటూ బెదిరించిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అందువల్ల సుగుణ కుమారి ఎస్ఎల్ఎఫ్‌లో రికార్డులను దుర్వినియోగం చేసి యాప్‌లో తప్పుడు రీతిలో తన పేరుతో అక్రమంగా ఆపరేట్ చేసిందని, తనకు న్యాయం చేయాలంటూ ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

వృద్ధులకు ఉచిత వైద్య సేవలు

తణుకు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నిసా ఫౌండేషన్ సంయుక్తంగా సంచార శకటం ద్వారా ఉచిత వైద్య సేవలు అందించారు. ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ హుస్సేన్ అహ్మద్, డాక్టర్ నిమ్మగడ్డ అచ్యుతరామయ్య తణుకు, పైడిపర్రులో పర్యటించి ఆరుగురు వృద్ధులకు వైద్య సేవలందించారు. సభ్యుడు గోదావరి సత్యనారాయణ ఆర్థిక సాయంతో ఉచితంగా మందులు అందజేశారు. సంఘ అధ్యక్షుడు అల్లూరి కరుణాకర్ చౌదరి, కోశాధికారి అర్జి భాస్కరరావు పాల్గొన్నారు.

మహిళ వైద్యానికి 'వసుధా' వితరణ

పాలకొల్లు టౌన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): వసుధా ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం జి. కొత్తపల్లికి చెందిన తాడిగడప శ్రావణి అనే మహిళ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామ రాజు పంపిన రూ.10 వేల చెక్కును శ్రావణి సోదరుడు పి. వెంకటేష్‌కు అందించినట్లు ఏరియా కన్వీనర్ పెన్మెత్స బుద్దరాజు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు నిధులు మంజూరు పత్రాలు అందిస్తున్న గన్ని వీరాంజనేయులు

గణపవరం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న గణపవరం మండలంలోని లబ్ధిదారులకు అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. గణపవరం మండల టీడీపీ నేతలు నేతృత్వంలో లబ్ధిదారులు గన్ని క్యాంపు కార్యాలయానికి ఆదివారం తరలివెళ్లారు. టీడీపీ నేతల సమక్షంలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఇందుకూరి రామకృష్ణంరాజు, టీడీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యాళ్ల సుబ్బారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కూనసాని నాగేశ్వరరావు, గణపవరం మండల తెలుగు యువత అధ్యక్షుడు కాపారం చిన్న పాల్గొన్నారు.

జనసేన కార్యకర్తకు ఆర్థిక సాయం


ప్రసాద్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న జనసేన నాయకులు

కాళ్ల, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కిడ్నీలు పాడై పోయి అనారోగ్యంతో బాధపడుతున్న కోపల్లె గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త వీరమల్లు ప్రసాద్‌కి ఆ పార్టీ నాయకులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. జనసేన కార్యకర్తలు సేకరించిన రూ. 80 వేల నగదును ఉండి ఇన్‌చార్జి జుత్తిగ నాగరాజు చేతుల మీదుగా ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఏరుబండి రామాంజనేయులు, నిమ్మల గోపాలకృష్ణ, కోపల్లె సొసైటీ డైరెక్టర్ గడి రాము, ఆరేటి దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

హక్కులన్నీ ఉద్యమాలతో సాధించుకున్నవే..


ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న దృశ్యం

కాళ్ల, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు పొందుతున్న సౌకర్యాలు, హక్కులు ఉద్యమాల ద్వారా సాధించుకున్నవి మాత్రమేనని, ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీద కాదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి అన్నారు. కోపల్లె హైస్కూల్‌లో ఆదివారం జరిగిన యూటీఎఫ్ మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం యూటీఎఫ్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కొంతమంది ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పీఎస్ విజయ రామరాజు, కె.శ్రీదేవి, పట్టాభిరామయ్య, సీహెచ్.ప్రసాదరావు, జి.రామకృష్ణంరాజు, బీఆర్ఎంకే స్వామి పాల్గొన్నారు.

భార్య పేరిట సేవలు అభినందనీయం


పేదలకు బియ్యం అందిస్తున్న ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): రాట్నాల సుబ్బలక్ష్మీ నాలుగవ వర్ధంతి సందర్భంగా రాట్నాల సుబ్బలక్ష్మి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా సుబ్బలక్ష్మి చిత్రపటం వద్ద ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు పుష్పాంజలి ఘటించి మాట్లాడుతూ గతించిన తన సతీమణి సుబ్బలక్ష్మి పేరిట సత్తిబాబు చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి ఆమె జయంతి, వర్ధంతులను సేవా కార్యక్రమాలుగా నిర్వహిస్తూ అభాగ్యులకు సేవలందించడం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా పేద కుటుంబాల వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయలు పంపిణీ చేశారు.

పేదలకు బూరెలు పంపిణీ



ఉండి అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగను పురస్కరించుకుని ఉండి లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పేదలకు బూరెలు పంచిపెట్టారు. ఆదివారం ఉండి సెంటర్‌కు విచ్చేసి ఆయా ప్రాంతాలలో వుంటున్న వారి వద్దకు వెళ్లి బూరెలు అందించారు. దాత పూసపాటి వెంకట్రామరాజు మాట్లాడుతూ పండుగను పురస్కరించుకుని బూరెలను తయారు చేయించి పారిశుధ్య కార్మికులకు, సంచారజీవులకు తదితర వర్గాలవారికి అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గాదిరాజు రంగరాజు, పెన్మెత్స రంగప్రసాద్‌రాజు, పారిశ్రామికవేత్త సత్తిబ్రహ్మారెడ్డి, పాలతీర్థపు నరసింహారావు, భూపతిరాజు హరినాథ్‌రాజు, కాగిత మహంకాళి, వెంకట్రాజు పాల్గొన్నారు.

మాచేనమ్మకు ఎమ్మెల్యే పితాని పూజలు



ఆచంట, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదమల్లం మాచే నమ్మ వారిని ఆది వారం ఎమ్మెల్యే పితాని సత్యనా రాయణ దర్శించు కుని పూజలు చేశారు. ఆలయ అధికారి ఆదిమూలం వెంకట సత్యనారాయణ, చైర్మన్ బోడపాటి సుబ్బారావు, సర్పంచ్ విజయలక్ష్మి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

కార్మిక నేతలకు కుంచనపల్లి గ్రామస్థుల కృతజ్ఞతలు

తాడేపల్లిగూడెం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు హాజరైన కడప జిల్లా కార్మిక నేతలకు తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామస్థులు ఆదివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కుంచనపల్లికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు దేబరిక సురేష్ కడప జిల్లాలోని ఒక గ్రామంలో ఇటీవల పాముకాటుకు గురై మృతి చెందాడు. ఈ విషయమై కడప వెళ్లిన కుంచనపల్లి గ్రామస్థులకు అక్కడి ఏఐటీయూసీ నాయకులు అండగా నిలిచారు. గూడెంలో ఏఐటీయూసీ సమావేశాలకు కడప నుంచి వీరు వచ్చారని తెలుసుకున్న కుంచనపల్లి గ్రామస్థులు వారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అక్కడ ఏఐటీయూసీ నాయకులు సహకారం లేకపోతే సురేష్ మృతదేహానికి పోస్టుమార్టం జరిగేది కాదని తెలిపారు. కడప నాయకులతోపాటు ఏఐటీయూసీ నాయకులు దూసనపూడి సోమసుందర్, కళింగ లక్ష్మణరావు, పోలిరాతి ఆదినారాయణ, కోడే సాయిబాలాజీ, మేళం నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

చెరువులను తలపించిన రహదారులు



ఉండి మండలం కాపులపేటలో రహదారిపై నిలిచిన వర్షపునీరు.. కాళ్ల మండలం గాంధీనగర్‌లో నీట మునిగిన రోడ్డు

ఉండి, అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): ఉండి గ్రామంలో కురిసిన కుండపోత వర్షంతో రహదారులు జలమయమ య్యాయి. డ్రెయిన్లు మూసుకు పోవడ ంతో మురుగునీరు, వర్షపునీరు రహదారులపైకి రావడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. ఉండి కాపులపేట రహదారిలో సీసీ రహదారిపై వర్షపునీరు చేరింది వెళ్లడానికి అవకాశం లేకుండాపోయిందని ప్రజలు వాపోయారు. కుండపోత వర్షం వచ్చిందంటే చాలు ఈరహదారి ముంపుబారిన పడుతుంది. ఆదివారం తెల్లవారుజాము నుంచి వర్షం పడుతున్నది. కోండ్రుతుపేట నుంచి జంగాలకాలనీకి వెళ్లే రహదారిపై వర్షపునీరు చేరింది. ఉండి కాపులపేట రహదారి ముంపునకు గురైంది. యండగండి, చెరుకువాడ, పెదపుల్లేరు, కోలమూరు, ఉప్పులూరు, పాందువ్వ, మహదేవపట్నం తదితర గ్రామాల్లో వర్షం కురిసింది. పల్లపుప్రాంతాలను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కాళ్ల: కాళ్ళ శివారు గాంధీ నగర్ గ్రామానికి వెళ్ళే రహదారి నీటమునగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు చేపల చెరువులు, మరొకవైపు పంట కాలువ పూడుకుపోవడంతో ముంపు నీరు రోడ్డుపైకి వచ్చి కాలువను తలపిస్తోంది. ఈ నీటిలో విషసర్పాలు దర్శనమిస్తున్నాయని ప్రజలు భయపడుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా తమకు ఈ కష్టాలు తీరడం లేదని వాపోతున్నారు. శాశ్వత ప్రాతిపదికన రహదారి నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

భగ్గుమన్న బాణసంచా ధరలు



మొగల్తూరు జాతీయ రహదారి వెంబడి ఏర్పాటు చేస్తున్న దీపావళి దుకాణాలు.. పాలకొల్లులో వెలవెలబోతున్న దుకాణాలు


ఆకివీడులో బాణసంచా కొనుగోలు దుకాణాల దగ్గర బురదగా ఉన్న ప్రాంగణం

మొగల్తూరు, అక్టోబరు19(ఆంధ్ర జ్యోతి): ఒక పక్క భారీ వర్షాలు, మరొపక్క వివిధ శాఖల అధికారుల లంచాలు, పాత జీఎస్టీతోనే దీపావళి సామగ్రి అమ్మకాలు మొగల్తూరులో నిర్వహిస్తున్నారు. ఏటా ఆనవాయితీగా చేసే ఒక్క రోజు వ్యాపారానికి భయాందోళనతో పాటు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగాల్సి వస్తోందని వర్తకులు ఆవేదన చెందుతున్నారు. మండల కేంద్రమైన మొగల్తూరులో ప్రతి ఏటా 18 నుంచి 24 తాత్కాలిక బాణసంచా దుకాణాలు ఉండేవి. దుకాణాలకు తాత్కాలిక లైసెన్సులు మంజూరు చేసే సంబంధిత శాఖల అధికారుల చేతివాటం ఎక్కువకావడంతో వర్తకులు పెట్టుబడి సొమ్ములు చేసుకోవడం మాట ఎలా ఉన్నా నష్టాలు చవి చూడాల్సి వస్తుందని వాపోతున్నారు. ఈ ఏడాది కేవలం పది దుకాణాలే పరిమితం అయ్యింది. ఈఏడాది దీపావళి సామగ్రి పాత జీఎస్టీతో అమ్మాల్సి రావడంతో ధరల్లో వ్యత్యాసం కనిపించకపోవడం మరింత ప్రభావం చూపనుందని వర్తకులు అభిప్రాయ పడుతున్నారు.

పాలకొల్లులో దుకాణాలు వెలవెల

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): పాలకొల్లులో దీపావళి సందడి కానరావడం లేదు. పాలకొల్లు బ్రాడీపేట బైపాస్‌రోడ్డుకు ఇరువైపులా సుమారు 45 వరకు బాణసంచా వ్యాపారులు చిన్న చిన్న టెంట్‌లు వేసి ఏర్పాట్లు చేసుకున్నారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో ప్రమిదలు, ఇతర దీపావళికి వినియోగించే సామగ్రి రోడ్డపక్కన వ్యాపారులు ఏర్పాటు చేసుకున్నాయి. అయితే ఆదివారం ఉదయం నుంచి కొద్దిపాటి వర్షం కురవడంతో వ్యాపారాలు మందగించాయి. లక్షల రూపాయలు పెట్టామని, ఈరోజు వరకు కనీసం 25శాతం విక్రయాలు రాలేదని వ్యాపారులు వాపోతున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు

ఆకివీడు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): బాణసంచా దుకాణాలు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్నారు. చూట్ మెమోరియల్ స్కూల్ ప్రాంగణంలోనే దుకాణాలు ఏర్పాటుకు అధికారులు అనుమతులు ఇచ్చారు. అధికారులు పర్యవేక్షణ కొరవడింది. అన్నింటికీ జీఎస్టీ తగ్గిందని అధికారులు చెబుతున్నా బాణసంచా దుకాణాల దగ్గర అది కనపడలేదు. సూచికలు, హెచ్చరిక నిబంధనలు తెలిపే బోర్డులు కనపడలేదు. కొనుగోలుకు వచ్చే ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైంది. ప్రాంగణం జారుతుండడంతో వాహనదా రులు పడిపోతున్నారు.


మంత్రికి వినతిపత్రమిస్తున్న గణపవరం అఖిలపక్ష నాయకులు

గణపవరాన్ని పశ్చిమలోనే కొనసాగించాలి

పాలకొల్లు టౌన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): గణపవరాన్ని పశ్చిమగోదావరి జిల్లాలోనే కొనసాగించాలని, ఏలూరు జిల్లాలో కలపవద్దని గణపవరం అఖిలపక్ష నాయకులు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకు వినతి పత్రం అందజేశారు. ఆదివారం మంత్రి కార్యాలయంలో కలిసిన అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లాలో సాగు, తాగునీరు, మురుగు కాల్వల నిర్వహణ వ్యవస్థలు, అధికార యంత్రాంగం అనుకూలమైన పశ్చిమగోదావరి జిల్లాలోనే ఉన్నామని, అటువంటి గణపవరాన్ని ఏలూరు జిల్లాలో కలిపితే తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడతాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. గణపవరం నుండి భీమవరంకు 20 కిలో మీటర్ల దూరం మాత్రమే ఉంటుంది. అదే ఏలూరు అయితే సుమారు 75 కిలో మీటర్లు దూరం ఉంటుందని అందు వల్ల తమ ప్రాంత వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మాళ్ళ సుబ్బారావు, మండల యువత అధ్యక్షుడు కాపవరం చిన్న, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు ముత్యాల వేణు, బీజేపీ రాష్ట్ర నేత, రైతు సంఘం నాయకుడు కూసంపూడి జగపతిరాజు, టీడీపీ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి రాముడు, కూనిరెడ్డి సోమేశ్వరరావు, పెంటారావు, నంద్యాల రామలింగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : నిమ్మల

రూ. 20 లక్షలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తూ మంచి ప్రభుత్వంగా ప్రజల మనుసులో నిలిచి ఉందని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో నియోజకవర్గంలో గల 61 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడుతూ మంచి చేసే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి బొలిశెట్టి ఆర్థిక సాయం

తాడేపల్లిగూడెం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు నియోజకవర్గం పరిధిలోకి వచ్చే మద్దూరులంక గ్రామంలోని పుంతలో మునసలమ్మవారి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదివారం రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలసి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరగా ఆయన రూ.25 వేలు అందజేశారు. కమిటీ సభ్యులు బొలిశెట్టి దుర్గారావు, ఆకుల వీర్రాజు, సేలం విజయ్, ఎర్రంశెట్టి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.


కళాశాల అధ్యాపకులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి

విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు

తణుకు, అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యావ్యవస్థలో సమూల మార్పులతో బలోపేతానికి చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం పట్టణంలోని గమిని ఫంక్షన్‌హాల్‌లో ఏపీ ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ విద్య అత్యంత కీలకమైన దశ అని ఈ సమయంలో విద్యార్థుల పట్ల అధ్యాపకులు శ్రద్ధ తీసుకోవడం ద్వారానే ఉత్తమ పౌరులుగా తయారవుతారని చెప్పారు. జిల్లాలోని ప్రైవేట్ కాలేజీలలో పనిచేస్తున్న పలువురు అధ్యాపకులను ఎమ్మెల్యే ఆరిమిల్లి ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎం.ఎస్.ఆర్. ఆంజనే యులు (ప్రగతి రాజా) అధ్యక్షతన జరిగింది. డీఐఈవో గొల్ల ప్రభాకర్, అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బూరుగుపల్లి వేణుగోపాల కృష్ణ, మాంటిస్సోరి జూనియర్ కాలేజి డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు, నాయకు లు ప్రసాదు, రాష్ట్ర అధ్యక్షుడు వెంకట ప్రసాదు, వెంకటేశ్వరరావు, సాంబశివరావు, ప్రభాకర్, శేఖర్‌రావు, శివ నాగేంద్ర ప్రసాదు పాల్గొన్నారు.

టపాసుల దుకాణాల తనిఖీ

తణుకు రూరల్: పైడిపర్రులో ఏర్పాటు చేసిన దీపావళి బాణసంచా దుకాణ సముదాయాన్ని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదివారం రాత్రి సందర్శించారు. ముందు జాగ్రత్తలపై పోలీస్, అగ్నిమాపక సిబ్బంది నుంచి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ కొండేటి శివ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

తణుకు: జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు జరుగుతోందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఆదివారం సాయంత్రం బైపాస్ రోడ్డులోని ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో దీపావళి జరుపుకోవాలన్నారు. బాణసంచా కొనుగోలు చేస్తున్న ప్రజలకు జీఎస్టీ కారణంగా ధరలు తగ్గి ప్రయోజనం చేకూరిందన్నారు. నియోజకవర్గ ప్రజలుకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఆయుర్వేద వైద్య పితామహుడు ధన్వంతరి జయంతి వేడుకలు ఆది వారం స్థానిక నాయీ బ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్లో నాయీ బ్రాహ్మణ ఉద్యోగ, ఉపా ధ్యాయ, వైద్య, కళా, సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో జరిగాయి. ధన్వంతరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. సంఘ నాయకులు ర్యాలీ విష్ణు మూర్తి, గునపల్లి సతీష్, దిగమర్తి రాజేష్, డాక్టర్ కె లక్ష్మీ భార్గవి, డాక్టర్ కె రవి కుమార్, ఉప్ప లావు దుర్గ పెద్దిరాజు, కం తేటి అన్నవరం, పి. శ్రీనివాస్, కేవీవీ సత్య నారాయణ, రంభా తులసీ ప్రదీప్, పి. రామకృష్ణ, తామరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పీజీఆర్ఎస్ రద్దు

భీమవరం టౌన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): దీపావళి పండగ సందర్భంగా సోమవారంనాడు సెలవు కావటంతో పీజీఆర్ఎస్‌ను రద్దు చేశామన్ని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈవిషయాన్నిజిల్లా ప్రజలు గుర్తించి సహకరించాలని కోరారు.

బధిరులకు తలంట్లు

భీమవరం టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం శ్రీవెంకటేశ్వర బధిర పాఠశాలలో మూగ చెముడు బాలలకు క్షురకర్మలు చేయించి అభ్యంగ స్నానాలు చేయించే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతిరావు మాట్లాడుతూ పండుగలకు ప్రతి ఇంటా పెద్దలు పిల్లలు తలంట్లు పోసుకుంటారని, గత 20ఏళ్లుగా ఇటువంటి సంప్రదాయమైన కార్యక్రమాన్ని నిర్వహించడం అద్వితీయమన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 100 మంది బాలలతో దీపావళి పండుగ వేడుకలను జరుపుకున్నామన్నారు. కార్యక్రమంలో భూపతిరాజు బుజ్జి రాజు, స్కూల్ సిబ్బంది పద్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

కోస్టల్ సిటీలో మ్యూజిక్ షో

భీమవరం టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): భీమవరం కోస్టల్ సిటీ సెంటర్లో లైట్ అప్ విత్ లోలో మ్యూజిక్ షోను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. పర్యావరణ పరి రక్షణ మనందరి బాధ్యత అని, కమ్మని సంగీతంతో హృదయానికి హత్తుకునే మ్యూజిక్‌తో పాటల ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎస్ఆర్‌కేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ మురళీకృష్ణం రాజు మాట్లాడుతూ తమ కళాశాల లోలో విద్యార్థి బృందం సాంస్కృతిక ప్రదర్శనలు, మ్యూజిక్ షో అందిస్తున్నారని, పర్యావరణానికి హాని కలిగించకుండా మానసిక వికాసంతో ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థుల ప్రదర్శనలు నిర్వహించారని అన్నారు.

సూర్యభగవానుడికి అభిషేకాలు

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): స్థానిక కోడిగట్టున ఉన్న శ్రీసూర్య దేవాలయంలో ఆదివారం సందర్భంగా అర్చకులు కె.సుబ్రహ్మణ్యం శాస్త్రి స్వామివారికి ఆవు పాలతో ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహిచి, అలంకరించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు పొంగలి ప్రసాదం అందజేశారు.

ఉచిత నేత్ర వైద్య పరీక్షలు

తాడేపల్లిగూడెం రూరల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెం కడకట్ల జనతా హాస్పటల్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం ఉచిత నేత్ర వైద్యశిబిరం ఆదివారం నిర్వహించారు. 82 మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా 21 మందికి ఉచితంగా కళ్లజోళ్లు, 17 మందికి ఆపరేషన్ నిమిత్తం నిడదవోలు లయన్స్ రాజరాజేశ్వరి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమానికి పదమ్ కుమార్ గుప్తా ఆర్థిక సహకారం అందించగా, లయన్స్ అధ్యక్షులు చిన్నం మనీంద్ర, జనతా డాక్టర్ ఎస్‌వీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే బొలిశెట్టి సాయం



భీమవరం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గం దారకానిపాడులో తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు హత్య ఘటన నేపథ్యంలో మృతుడు భార్య సుజాత కుటుంబానికి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తన సొంత నిధుల నుంచి 2లక్షల 50వేల రూపాయలు, ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న లక్ష్మీనాయుడు బంధువులకు మరో 2లక్షల 50వేల రూపాయలు ఆదివారం నాడు అందించారు. రాష్ట్ర హోం శాఖామంత్రి వి.అనిత, మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ తదితరులు పాల్గొన్నారు

యువకుడి అదృశ్యం.. బ్రిడ్జిపై బైక్


సతీష్ (ఫైల్)

పెనుగొండ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): యువకుడి అదృశ్యం పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ గంగాధర్ తెలిపారు. ములపర్రు శివారు పితానివారిపాలెంకు చెందిన జక్కంశెట్టి సతీష్ అనే యువకుడు ఈ నెల 19వ తేదీ తెల్లవారుజామున తన మోటారు సైకిల్‌పై వెళ్లాడని, అయితే వాహనం దొంగరా విపాలెం బ్రిడ్జి వద్ద ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆ వ్యక్తి బ్రిడ్జిపై నుంచి గోదావరిలోకి దూకి ఉండవచ్చునని అనుమానంతో నదిలో, చుట్టుపక్కల వెతికినా ఆచూకి తెలియకపోవడంతో అతని సోదరుడు వినోద్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పార్క్ చేసిన కారును ఢీకొన్న బైక్

మొగల్తూరు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మొగల్తూరు జాతీయ రహదారిపై నంబర్ ప్లేట్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పార్క్ చేసిన కారును బైక్‌పై వెళుతున్న వ్యక్తి ఢీకొని గాయాలపాలయ్యాడు. మొగల్తూరుకు చెందిన నక్కా అఖిల్ బైక్‌పై మొగల్తూరు నుంచి నరసాపురం 216 జాతీయ రహదారిపై వెళుతూ సీతారామపురం టోల్ గేట్ సమీపంలో పార్క్‌చేసిన కారును ఢీకొన్నాడు. ఈ ఘటనతో గాయాలపాలైన అఖిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నాగలక్ష్మి తెలిపారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం స్వాధీనం

పెనుగొండ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ కె. గంగాధరరావు తెలిపారు. పెనుగొండ మండలం దొంగరావిపాలెం బ్రిడ్జి వద్ద గోదావరిలో సుమారు 40-50 మధ్య వయసుగల ఒక మహిళ మృతదేహం ఉందని వీఆర్వో గాదంశెట్టి నాగేశ్వరి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, మృతదేహాన్ని మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆటో ఢీకొని మోటారు సైక్లిస్టుకు గాయాలు

అత్తిలి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పాలూరు గ్రామానికి చెందిన శరకడం అప్పల సత్య సూర్యనారాయణ (65) ఆరవల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడినట్లు అత్తిలి ఎస్ఐ పి. ప్రేమరాజు తెలి పారు. సూర్యనారాయణ లక్ష్మీనారాయణపురంలో వ్యవసాయ పనుల నిమిత్తం వెళుతుండగా ఆరవల్లి వైఎస్ఆర్ కాలనీ సమీపంలో వేగంగా వచ్చిన ఆటో మోటారు బైక్‌పై ప్రయాణిస్తున్న సూర్యనారాయణను ఢీకొనడంతో తలకు గాయమైంది. కుమారుడు మాణిక్యం తండ్రిని తణుకులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన వలవల బాబ్జి

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పెంటపాడు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని భవన కార్మిక సంక్షేమ మండలి చైర్మన్ వలవల బాబ్జి అన్నారు. ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో రూ.9.53 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పార్టీ నాయకులు ఆకాశపు స్వామి, కిలపర్తి వెంకట్రావు, పరిమి రవికుమార్, దాట్ల జగన్నాధరాజు, గురుజు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

భగ్గుమన్న బాణసంచా ధరలు

జీఎస్టీ తగ్గినా ఫలితం లేదు
వర్షంతో వ్యాపారుల లబోదిబో




మొగల్తూరు జాతీయ రహదారి వెంబడి ఏర్పాటు చేస్తున్న దీపావళి దుకాణాలు.. పాలకొల్లులో వెలవెలబోతున్న దకాణాలు

మొగల్తూరు, అక్టోబరు19(ఆంధ్రజ్యోతి):ఒక పక్క భారీ వర్షాలు, మరోపక్క వివిధ శాఖల అధికారుల లంచాలు, పాత జీఎస్టీతోనే దీపావళి సామగ్రి అమ్మకాలు మొగల్తూరులో నిర్వహిస్తున్నారు. ఏటా ఆనవాయితీగా చేసే ఒక్క రోజు వ్యాపారానికి భయాందోళనతో పాటు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగాల్సి వస్తోందని వర్తకులు ఆవేదన చెందుతున్నారు. మండల కేంద్రమైన మొగల్తూరులో ప్రతి ఏటా 18 నుంచి 24 తాత్కాలిక బాణసంచా దుకాణాలు ఉండేవి. దుకాణాలకు తాత్కాలిక లైసెన్స్‌లు మంజూరు చేసే సంబంధిత శాఖల అధికారుల చేతివాటం ఎక్కువకావడంతో వర్తకులు పెట్టుబడి సొమ్ములు చేసుకోవడం మాట ఎలా ఉన్నా నష్టాలు చవి చూడాల్సి వస్తుందని వాపోతున్నారు. ఈ ఏడాది కేవలం పది దుకాణాలే పరిమితం అయ్యింది. ఈఏడాది దీపావళి సామగ్రి పాత జీఎస్టీతో అమ్మాల్సి రావడంతో ధరల్లో వ్యత్యాసం కనిపించకపోవడం మరింత ప్రభావం చూపనుందని వర్తకులు అభిప్రాయ పడుతున్నారు.

పాలకొల్లులో దుకాణాలు వెలవెల

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): పాలకొల్లులో దీపావళి సందడి కానరావడం లేదు. పాలకొల్లు బ్రాడీపేట బైపాస్‌రోడ్డుకు ఇరువైపులా సుమారు 45 వరకు బాణసంచా వ్యాపారులు చిన్న చిన్న టెంట్‌లు వేసి ఏర్పాట్లు చేసుకున్నారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో ప్రమిదలు, ఇతర దీపావళికి వినియోగించే సామగ్రి రోడ్డపక్కన వ్యాపారులు ఏర్పాటు చేసుకున్నాయి. అయితే ఆదివారం ఉదయం నుంచి కొద్దిపాటి వర్షం కురవడంతో వ్యాపారాలు మందగించాయి. లక్షల రూపాయలు పెట్టామని, ఈరోజు వరకు కనీసం 25శాతం విక్రయాలు రాలేదని వ్యాపారులు వాపోతున్నారు.

గంగాలమ్మకు ప్రత్యేక పూజలు



నరసాపురం రూరల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి):ఎల్‌బిచర్ల గ్రామంలో ఆదివారం గంగాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. మోడీ, చామకూరిపాలెం, ఎల్‌బిచర్ల, రాజుల్లంక గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ వద్ద అన్నసమారాధన నిర్వహించారు.




మొగల్తూరు పోలీసు స్టేషన్ వద్ద గోతుల్లో నిలిచిన నీరు.. ఛిద్రంగా మారిన కాళీపట్నం-గొల్లపాలెం రహదారి

వర్షాలకు రహదారుల ధ్వంసం

మొగల్తూరు, అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): అల్పపీడనం ప్రభావంతో రెండు రోజులుగా తీరంలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు సుమారు 25.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షం ప్రభావంతో లోతట్టు ప్రాంతాల్లోని నివాసాల మధ్య వర్షం నీరు నిలిచిపోవడంతో పాటు మొగల్తూరు కోట రోడ్డు, పడమటిపాలెం రోడ్డు, కాళీపట్నం పడమర-కృష్ణా జిల్లా గొల్లపాలెం రహదారితో పాటు కెపిపాలెం, పేరుపాలెం, మొగల్తూరు కొండావారిపాలెం, రాజ్యలక్ష్మీ అమ్మవారి కాలనీ, శేరేపాలెం, పాతపాడుల్లోని ఇందిరమ్మ లేఅవుట్ కాలనీలు ముంపులో ఉన్నాయి. పలు రహదారులు ధ్వంసమయ్యాయి. మొగల్తూరు, రామన్నపాలెం గ్రామాల్లోని వరి చేలల్లో భారీగా నీరు నిలవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధిక వర్షాలతో వంగ, బెండ, బీర వంటి కూరగాయల పంటలు ఇవక బారిన పడి కుళ్ళిపోతున్నాయి. ఆక్సిజన్ లోపంతో మత్స్య సంపద నశించిపోతుందని ఆక్వా రైతులు ఆవేదన చెందుతున్నారు.




సిద్ధాంతం పుష్కరాల రేవు వద్ద ఆందోళన చేస్తున్న భక్తులు... మెట్లపై అమ్మవారి విగ్రహాలు

పుష్కరాల రేవు వద్ద భక్తుల ఆందోళన

పెనుగొండ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): పెనుగొండ మండలం సిద్ధాంతం వశిష్ఠ గోదావరి వద్ద పుష్కరాల రేవులు అధ్వానంగా ఉండటంతో ఆదివారం భక్తులు ఆందోళన చేపట్టారు. రెండు రోజుల్లో కార్తీక మాసం ప్రారంభం కానుంది. అయితే ఈ స్నానాల రేవుల్లో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవార్ల విగ్రహాలు నిమజ్జనం చేయడంతో విగ్రహాలు ఎక్కడివక్కడే మెట్లపై ఉండటంతో శివ స్వాములు, భక్తులు స్నానాలు చేయడానికి అనువుగా లేకుండా పోయాయి. కార్తీక మాసం ప్రారంభమైతే వందలాది మంది భక్తులు ఈ రేవుల్లోనే పుణ్యస్నానాలు ఆచరిస్తారు. అయితే రేవులు ఒండ్రు మట్టి, దేవుళ్ళ విగ్రహాలు, ఇంకా చెత్తాచెదారం ఉండటంతో భక్తులు స్నానాలు ఎలా చేసేదని ఆదివారం శివభక్తులు ఆందోళన చేపట్టారు. తక్షణం రేవుల్లో ఉన్న చెత్తాచెదారాలు, అమ్మవార్ల విగ్రహాలను తొలగించి భక్తులకు పుణ్యస్నానాలు చేయడానికి అనువుగా ఉంచాలని కోరారు.

కూతురినే కాటేసిన కామాంధుడు

నరసాపురం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణంలో దారుణం చోటు చేసుకొంది. మద్యం మత్తులో కన్న కూతురిపై తండ్రి అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు ఆదివారం టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ యాదగిరి వివరాల ప్రకారం పట్టణంలోని ఓ వార్డులో నివాసం ఉంటున్న నరేష్ కూలి పని చేస్తుంటాడు. భార్య ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. ఈ ఏడాది జూలైలో నరేష్ మద్యం సేవించి అర్ధరాత్రి ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో తొమ్మిదో తరగతి చదవుతున్న అతని చిన్న కుమార్తె (13) తలుపు తీసింది. అప్పటికే మత్తులో ఉన్న నరేష్ కుమార్తెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయాన్ని ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించడంతో అక్కచెల్లెళ్లిద్దరూ గోప్యంగా ఉంచారు. ఇటీవల తల్లి గల్ఫ్ నుంచి రావడంతో ఆమెకు ఈ విషయాన్ని చెప్పారు. తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేసిన్నట్టు సీఐ చెప్పారు. ఇన్‌ఛార్జీ డీఎస్పీ విశ్వనాథ్ విచారణ చేస్తున్నట్టు వివరించారు.

పేకాట స్థావరంపై దాడి

పెంటపాడు 19.(ఆంధ్రజ్యోతి): కే.పెంటపాడు శివారు లో పేకాట స్థావరం పై దాడి చేసినట్టు ఎస్ఐ స్వామి తెలిపారు. ఏడుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 3200 నగదు సాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

వృద్ధులకు ఉచిత వైద్య సేవలు

తణుకు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నిసా ఫౌండేషన్ సంయుక్తంగా సంచార శకటం ద్వారా ఉచిత వైద్య సేవలు అందించారు. ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ హుస్సేన్ అహ్మద్, డాక్టర్ నిమ్మగడ్డ అచ్యుతరామయ్య తణుకు, పైడిపర్రులో పర్యటించి ఆరుగురు వృద్ధులకు వైద్య సేవలందించారు. సభ్యుడు గోదావరి సత్యనారాయణ ఆర్థిక సాయంతో ఉచితంగా మందులు అందజేశారు. సంఘ అధ్యక్షుడు అల్లూరి కరుణాకర్ చౌదరి, కోశాధికారి అర్జి భాస్కరరావు, గిరజాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళ వైద్యానికి 'వసుధా' వితరణ

పాలకొల్లు టౌన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): వసుధా ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం జి. కొత్తపల్లికి చెందిన తాడిగడప శ్రావణి అనే మహిళ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామ రాజు పంపిన రూ.10 వేల చెక్కును శ్రావణి సోదరుడు పి. వెంకటేష్‌కు అందించినట్లు ఏరియా కన్వీనర్ పెన్మెత్స బుద్దరాజు తెలిపారు.



లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన వలవల బాబ్జి


సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పెంటపాడు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని భవన కార్మిక సంక్షేమ మండలి చైర్మన్ వలవల బాబ్జి అన్నారు. ఆదివారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో రూ.9.53 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పార్టీ నాయకులు ఆకాశపు స్వామి, కిలపర్తి వెంకట్రావు, పరిమి రవికుమార్, దాట్ల జగన్నాథరాజు, గురుజు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఆయుర్వేద వైద్య పితామహుడు ధన్వంతరి జయంతి వేడుకలు ఆదివారం స్థానిక నాయీ బ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్లో నాయీ బ్రాహ్మణ ఉద్యోగ, ఉపాధ్యాయ, వైద్య, కళా, సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో జరిగాయి. ధన్వంతరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. సంఘ నాయకులు ర్యాలీ విష్ణు మూర్తి, గునపల్లి సతీష్, దిగమర్తి రాజేశ్, డాక్టర్ కె లక్ష్మీ భార్గవి, డాక్టర్ కె రవి కుమార్, ఉప్పలాపు దుర్గ పెద్దిరాజు, కంతేటి అన్నవరం, పి. శ్రీనివాస్, కేవీవీ సత్య నారాయణ, రంభా తులసీ ప్రదీప్, పి. రామకృష్ణ, తామరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







బాపు ఘట్ వద్ద సంచరిస్తున్న శునకాలు

కుక్కలు బాబోయ్.. కుక్కలు

- ఏటిగట్టుపై గుంపుగా సంచారం
- ఆందోళనలో ప్రజలు
- నివారించాలని వినతి

నరసాపురం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గోదావరి ఏటిగట్టుపై శునకాల బెడద ఎక్కువైంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో ఎప్పుడు చూసినా.. శునకాలు గుంపులు, గుంపులుగా సంచరిస్తున్నాయి. తెల్లవారుజామున వాకింగ్‌కు గట్టు మీదకు రావాలంటే వాకర్లు భయాందోళన చెందుతున్నారు. చేతిలో కర్రలు పట్టుకుని రావాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇక చీకటి పడితే... పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గట్టుపై ఎక్కడా వీధి దీపాలు వెలగడం లేదు. వలంధర్ రేవు నుంచి మాధవాయిపాలెం రేవు వరకు ఎక్కువ జనసంచారం ఉంటుంది. ఈ ప్రాంతాల్లోనే వీధి లైట్లు వెలగడం లేదు. చీకటిలో బైక్‌లపై వెళుతుంటే.. కుక్కలు వెంబడిస్తున్నాయి. ఇక నడుచుకుంటూ వెళ్లాలంటే.. ఇద్దరు ముగ్గురు ఉంటేగాని గట్టు మీద వెళ్లలేని పరిస్థితి. మరో రెండు రోజుల్లో కార్తీకమాసం రానుంది. తెల్లవారుజామున గోదావరిలో స్నానం చేసేందుకు మహిళలు ఎక్కువగా వస్తుంటారు. గట్టుపై లైట్లు బిగించి కుక్కల్ని అరికట్టకపోతే వాటి బారిన పడే ప్రమాదం ఉందన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది.



సాల్వేషన్ ఆర్మీ హోంలో బాలికలకు దీపావళి టపాసులు అందిస్తున్న తారకాపురి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పవన్‌కుమార్

టపాసులు, మిఠాయిల వితరణ

తణుకు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న సాల్వేషన్ ఆర్మీ హోం బాలికలతో కలిసి శ్రీ తారకాపూరి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వావిలాల పవన్‌కుమార్ ముందస్తు దీపావళి పండుగ జరిపారు. ఆదివారం హోంలోని 40 మంది విద్యార్థినులకు బట్టలు, దీపావళి టపాసులు, స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులతో కలిసి టపాసులు కాల్చారు. లయన్స్ రీజనల్ చైర్‌పర్సన్ సుంకర శ్రీనివాసు, సెక్రటరీ రాంకుమార్, గేట్ మెంబరు వావిలాల సరళాదేవి, గోపి, బెజవాడ సూరిబాబు పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రమిస్తున్న గణపవరం అఖిలపక్ష నాయకులు

గణపవరాన్ని పశ్చిమలోనే కొనసాగించాలి

పాలకొల్లు టౌన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): గణపవరాన్ని పశ్చిమగోదావరి జిల్లాలోనే కొనసాగించాలని, ఏలూరు జిల్లాలో కలపవద్దని గణపవరం అఖిలపక్ష నాయకులు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకు వినతి పత్రం అందజేశారు. ఆదివారం మంత్రి కార్యాలయంలో కలిసిన అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లాలో సాగు, తాగునీరు, మురుగు కాల్వల నిర్వహణ వ్యవస్థలు, అధికార యంత్రాంగం అనుకూలమైన పశ్చిమగోదావరి జిల్లాలోనే ఉన్నామని, అటువంటి గణపవరాన్ని ఏలూరు జిల్లాలో కలిపితే తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడతాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. గణపవరం నుండి భీమవరంకు 20 కిలో మీటర్ల దూరం మాత్రమే ఉంటుంది. అదే ఏలూరు అయితే సుమారు 75 కిలో మీటర్లు దూరం ఉంటుందని అందు వల్ల తమ ప్రాంత వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మాళ్ళ సుబ్బారావు, మండల యువత అధ్యక్షుడు కావవరం చిన్న, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు ముత్యాల వేణు, బీజేపీ రాష్ట్ర నేత, రైతు సంఘం నాయకుడు కూసంపూడి జగపతిరాజు, టీడీపీ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి రాముడు, కూనిరెడ్డి సోమేశ్వరరావు, పెంటారావు, నంద్యాల రామలింగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : నిమ్మల

రూ. 20 లక్షలు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

పాలకొల్లు అర్బన్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తూ మంచి ప్రభుత్వంగా ప్రజల మనసులో నిలిచి ఉందని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో నియోజకవర్గంలో గల 61 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడుతూ మంచి చేసే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.



కళాశాల అధ్యాపకులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి

విద్యావ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం చర్యలు

తణుకు, అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి విద్యావ్యవస్థలో సమూల మార్పులతో బలోపేతానికి చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం పట్టణంలోని గమిని ఫంక్షన్‌హాల్‌లో ఏపీ ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడి యట్ విద్య అత్యంత కీలకమైన దశ అని ఈ సమయంలో విద్యార్థుల పట్ల అధ్యాపకులు శ్రద్ధ తీసుకోవడం ద్వారానే ఉత్తమ పౌరులుగా తయారవుతారని చెప్పారు. జిల్లాలోని ప్రైవేట్ కాలేజీలలో పనిచేస్తున్న పలువురు అధ్యాపకులను ఎమ్మెల్యే ఆరిమిల్లి ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎం.ఎస్.ఆర్. ఆంజనే యులు (ప్రగతి రాజా) అధ్యక్షతన జరిగింది. డీఐఈవో గొల్ల ప్రభాకర్, అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బూరుగుపల్లి వేణుగోపాల కృష్ణ, మాంటిస్సోరి జూనియర్ కాలేజి డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు, నాయకు లు ప్రసాదు, రాష్ట్ర అధ్యక్షుడు వెంకట ప్రసాదు, వెంకటేశ్వరరావు, సాంబశివరావు, ప్రభాకర్, శేఖర్‌రావు, శివ నాగేంద్ర ప్రసాదు పాల్గొన్నారు.

టపాసుల దుకాణాల తనిఖీ

తణుకు రూరల్: పైడిపర్రులో ఏర్పాటు చేసిన దీపావళి బాణసంచా దుకాణ సముదాయాన్ని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదివారం రాత్రి సందర్శించారు. ముందు జాగ్రత్తలపై పోలీస్, అగ్నిమాపక సిబ్బంది నుంచి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ కొండేటి శివ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

తణుకు: జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు జరుగుతోందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఆదివారం సాయంత్రం బైపాస్ రోడ్డులోని ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆనందోత్సాహాలతో దీపావళి జరుపుకోవాలన్నారు. బాణసంచా కొనుగోలు చేస్తున్న ప్రజలకు జీఎస్టీ కారణంగా ధరలు తగ్గి ప్రయోజనం చేకూరిందన్నారు. నియోజకవర్గ ప్రజలుకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.









నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

ఆలయ నిర్మాణానికి బొలిశెట్టి ఆర్థిక సాయం

తాడేపల్లిగూడెం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు నియోజక వర్గం పరిధిలోకి వచ్చే మద్దూరులంక గ్రామంలోని పుంతలో ముసలమ్మవారి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదివారం రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలసి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరగా ఆయన రూ.25 వేలు అందజేశారు. కమిటీ సభ్యులు బొలిశెట్టి దుర్గారావు, ఆకుల వీర్రాజు, సేలం విజయ్, ఎర్రంశెట్టి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాచేనమ్మకు ఎమ్మెల్యే పితాని పూజలు



ఆచంట, అక్టోబరు 19(ఆంధ్ర జ్యోతి): మండలంలోని పెదమల్లం మాచే నమ్మ వారిని ఆది వారం ఎమ్మెల్యే పితాని సత్యనా రాయణ దర్శించు కుని పూజలు చేశారు. ఆలయ అధికారి ఆదిమూలం వెంకట సత్యనారాయణ, చైర్మన్ బోడపాటి సుబ్బారావు, సర్పంచ్ విజయలక్ష్మి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.





కార్మిక నేతలకు కుంచనపల్లి గ్రామస్థుల కృతజ్ఞతలు

తాడేపల్లిగూడెం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలకు హాజరైన కడప జిల్లా కార్మిక నేతలకు తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామస్థులు ఆదివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కుంచనపల్లికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు దేబరిక సురేష్ కడప జిల్లాలోని ఒక గ్రామంలో ఇటీవల పాముకాటుకు గురై మృతి చెందాడు. ఈ విషయమై కడప వెళ్లిన కుంచనపల్లి గ్రామస్థులకు అక్కడి ఏఐటీయూసీ నాయకులు అండగా నిలిచారు. గూడెంలో ఏఐటీయూసీ సమావేశాలకు కడప నుంచి వీరు వచ్చారని తెలుసుకున్న కుంచనపల్లి గ్రామస్థులు వారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అక్కడ ఏఐటీయూసీ నాయకులు సహకారం లేకపోతే సురేష్ మృతదేహానికి పోస్టుమార్టం జరిగేది కాదని తెలిపారు. కడప నాయకులతోపాటు ఏఐటీయూసీ నాయకులు దూసనపూడి సోమసుందర్, కళింగ లక్ష్మణరావు, పోలిరాతి ఆదినారాయణ, కోడే సాయిబాలాజీ, మేళం నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.





నేత్ర వైద్యశిబిరంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

కంటిని పరిరక్షించుకోవాలి

తాడేపల్లిగూడెం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): కంటిని పరిరక్షించు కోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందని లయన్స్ క్లబ్ ప్రతి నిధులు కోరారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం తాడేపల్లిగూడెంలోని జనతా ఆసుపత్రి ప్రాంగణంలో నిడదవోలు రాజరాజేశ్వరి రామకృష్ణన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 82 మందికి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 21 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు. 11 మందికి మైనర్ ప్రొసీడింగ్స్ నిమిత్తం, మరో 17 మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం నిడదవోలు తరలించారు, లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్న మణీంద్ర, పీ త్రిమూర్తులు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు డాక్టర్ ఎల్ఎస్‌వీ నాగేశ్వరరావు, సుంకర శ్రీనివాస్, మదన్‌మోహన్ అగర్వాల్, డివిపీ విశ్వేశ్వరరావు, బాపయ్యశర్మ, ఆలపాటి పవన్‌కుమార్, చిక్క వెంకటేశ్వరరావు, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం.. బ్రిడ్జిపై బైక్



సతీష్ (ఫైల్)

పెనుగొండ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): యువకుడి అదృశ్యం పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ గంగాధర్ తెలిపారు. ములపర్రు శివారు పితానివారిపాలెంకు చెందిన జక్కంశెట్టి సతీష్ అనే యువకుడు ఈ నెల 19వ తేదీ తెల్లవారుజామున తన మోటారు సైకిల్‌పై వెళ్లాడని, అయితే వాహనం దొంగరా విపాలెం బ్రిడ్జి వద్ద ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆ వ్యక్తి బ్రిడ్జిపై నుంచి గోదావరిలోకి దూకి ఉండవచ్చునని అనుమానంతో నదిలో, చుట్టుపక్కల వెతికినా ఆచూకి తెలియకపోవడంతో అతని సోదరుడు వినోద్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





పార్క్ చేసిన కారును ఢీకొన్న బైక్

మొగల్తూరు, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): మొగల్తూరు జాతీయ రహదారిపై నంబర్ ప్లేట్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పార్క్ చేసిన కారును బైక్‌పై వెళుతున్న వ్యక్తి ఢీకొని గాయాలపాలయ్యాడు. మొగల్తూరుకు చెందిన నక్కా అఖిల్ బైక్‌పై మొగల్తూరు నుంచి నరసాపురం 216 జాతీయ రహదారిపై వెళుతూ సీతారామపురం టోల్ గేట్ సమీపంలో పార్క్‌చేసిన కారును ఢీకొన్నాడు. ఈ ఘటనతో గాయాలపాలైన అఖిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ నాగలక్ష్మి తెలిపారు.





విద్యుత్ వెలుగుల్లో ఆచంటేశ్వరుని ఆలయం

శివాలయాలు ముస్తాబు

ఆచంట, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా ప్రసిద్ధ ఆచంట రామేశ్వర స్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. నెల రోజులు పాటు జరిగే కార్తీక పూజలు సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారి ఆదిమూలం వెంకట సత్యనారాయియణ, చైర్మన్ గజేశ్వరరావు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం స్వాధీనం

పెనుగొండ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ కె. గంగాధరరావు తెలిపారు. పెనుగొండ మండలం దొంగరావిపాలెం బ్రిడ్జి వద్ద గోదావరిలో సుమారు 40-50 మధ్య వయసుగల ఒక మహిళ మృతదేహం ఉందని వీఆర్వో గాదంశెట్టి నాగేశ్వరి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, మృతదేహాన్ని మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆటో ఢీకొని మోటారు సైక్లిస్టుకు గాయాలు

అత్తిలి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పాలూరు గ్రామానికి చెందిన శరకడం అప్పల సత్య సూర్యనారాయణ (65) ఆరవల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడినట్లు అత్తిలి ఎస్ఐ పి. ప్రేమరాజు తెలి పారు. సూర్యనారాయణ లక్ష్మీనారాయణపురంలో వ్యవసాయ పనుల నిమిత్తం వెళుతుండగా ఆరవల్లి వైఎస్ఆర్ కాలనీ సమీపంలో వేగంగా వచ్చిన ఆటో మోటారు బైక్‌పై ప్రయాణిస్తున్న సూర్యనారాయణను ఢీకొనడంతో తలకు గాయమైంది. కుమారుడు మాణిక్యం తండ్రిని తణుకులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

